విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 11, సెప్టెంబరు -2024 4 పేజీలు



భారత సేవారత్న అవార్డుకు తాటికొండ నవీన్ ఎంపిక

విశాలాంధ్ర-కొండాపురం : గత 10 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంఘసేవకులు, లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ కి సోమలరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న బెంగళూరులోని బి.ఆర్. అంబేద్కర్ సముదాయంలో భారత సేవారత్న అవార్డు ప్రధానం చేస్తామని సోమల రాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్.డి రాజు తెలిపారు. ఈ సందర్భంగా తాటికొండ నవీన్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఎస్.డి రాజుకి ధన్యవాదాలు తెలిపారు. నేను చేస్తున్న సేవాకార్యక్రమాలకు సహకరిస్తున్న రక్తదాతలకు, లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితులకు అండగా సర్వేపల్లి కంపెనీలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.2 కోట్లు చెక్ అందించిన జెమిన్ ఎడిబుల్ ఆయిల్ కంపెనీ,50 లక్షలు అందజేసిన సెంబ్ కార్ప్(ఎస్ఈఐఎల్ ఎనర్జీ)అన్ని కంపెనీలు కలిపి సీఎం రిలీఫ్ ఫండ్‌కు మరో 47 లక్షలు అందజేతసర్వేపల్లి ఎమ్మెల్యేసోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడును కలిసి మొత్తం రూ.2.97 కోట్ల విలువైన చెక్కులు అందజేశారు. ఆయా కంపెనీల ప్రతినిధులు ప్రజలబాధలు, సీఎం చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టం చూసి చలించి ముందుకొచ్చి సాయమందించారు. ఆ దాతలకు సోమిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వరదలతో రాష్ట్రంలో భారీనష్టం సంభవించింది. అన్ని వర్గాల ప్రజలు బాధితులుగా మిగిలారు. ఇలాంటి సంద ర్భంలో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం శుభపరిణామం అన్ని కంపెనీల ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇలాంటి విపత్తు గతంలో ఎప్పుడూ సంభవించలేదు.6,800 కోట్లకు పైగా నష్టం సంభ వించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఉదారంగా నిధులిచ్చి ఆదు కుం టుందని ఆశిస్తున్నామన్నారు. గన్నవరం విమానాశ్రయంలో దిగే సమయంలో ఏరియల్వ్యూలో

2

వరద బాధితులతో మమేకమై.. భరోసా ఇస్తూ..

మంత్రి ఆనంతో కలిసి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర-ఉదయగిరి : విజయవాడలోని ఏడవ డిజన్ వరద ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ వరద ప్రభావిత ప్రాంతాలలో విస్తృతంగా పర్య టించారు. సోమవారం రాత్రి వరద బాధితులకు భరోసానిస్తూ, అధికారులతో కలిసి వరద దాటికి కూలిన ఇళ్లను పరిశీలిం చారు. వాటి నష్టాన్ని అధికారుల చేత అంచనాలు వేయిస్తున్నారు. అదే విధంగా గుంటూరు ఈస్ట్ ఎమ్మె ల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ తో పాటు విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కుమారుడు గద్దె క్రాంతి కుమార్‌తో కలిసి నీట మునిగిన ప్రాంతాలను ఇంజన్ల సహాయంతో నీటిని తోడుతున్న ప్రదేశాలను పరిశీలించి తగు సూచనలు తెలియజేశారు. ముం దు చూపుతో ముఖ్యమంత్రి ప్రాణ నష్టం జరగకుండా చేయగలిగారని, అనుభవం పట్టుదల ఉన్న ముఖ్య మంత్రి అయినందున అధికారులను సమాయత్త పరిచి రాత్రింబవళ్లు శ్రమించి బాధితులకు మంచి నీరు ఆహారం అందించి ఆదుకోగలిగారని ఎమ్మెల్యే కాకర్ల తెలిపారు. బాధితులను అన్ని విధాల ఆదు కుంటామని భరోసా కల్పిస్తూ, బాధితులతో మమేకమై వారి బాధలు తెలుసుకుంటూ, వాటి పరిష్కార మార్గాలు చూపుతూ వ్యాధులు ప్రభల కుండ పారిశుద్ధ్య పను లను పర్యవేక్షిస్తూ, నిత్యవసర వస్తువులు అందజేస్తూ, స్థానిక నాయ కులతో కలిసి పనుల న్నింటినీ పర్యవేక్షిస్తున్నారు. ఎవరు అధైర్య పడకండి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా శ్రమిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి ప్రధాన కార్యాలయం ప్రతినిధులు మాలేపాటి చైతన్య ఐసిడిఎస్ సెక్రెటరీ సూర్యకుమారి ఐఏఎస్ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పడమటి సతీష్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్ రోశయ్య, ఎస్సీసెల్ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ రవికుమార్ మాజీ కార్పొరేటర్ దోమకొండ రత్నాకర్ జనరల్ సెక్రెటరీ వేపాకుల శ్రీనివాస్ మహిళా ప్రెసిడెంట్ కోట శివలక్ష్మి స్థానిక టీడీపీ నేతలు అధికారులు ఉన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ధాన్యం కొనుగోళ్ల చేయాలి

జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ధాన్యం కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని చర్య లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళ వారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో రైతులు,ధాన్యం ట్రేడర్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బయట రాష్ట్రాల వారుజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేసా_మన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో స్థానికంగా ఉన్న ట్రేడర్లు కుమ్మక్కై ఇతర రాష్ట్రాల ట్రేడర్లను రానీయకుండా చేసి,ధరపతనానికి కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వం ప్రకటించిన కనీసమద్దతుధర కంటేతక్కువ ధరపలికిన ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు.ధాన్యం కొనుగోలు విషయమై ధర గురించి ప్రతిరోజు పర్యవేక్షణ ఉంటుందన్నారు.రాబోయేవారం రోజుల్లో జిల్లాలో వర్షపాతం నమోదయ్యే అవకాశంలేదని వాతావరణశాఖతెలిపినందున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ఈసమావేశంలో జిల్లావ్యవసాయశాఖఅధికారిసత్యవాణి, మార్కెటింగ్ శాఖఏడిఅనిత, రైతుసంఘాల నాయకులు చిరసానికోటిరెడ్డి, గంగపట్నం రమణయ్య, శ్రీనివాస్ రెడ్డి.ట్రేడర్లు పాల్గొన్నారు.

క్యాన్సర్ రహిత కోవూరు నియోజకవర్గమే లక్ష్యం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : క్యాన్సర్ రహిత కోవూరు నియోజకవర్గమే లక్ష్యంగా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్, టిటిడి స్విమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే మొబైల్ పింక్ బస్సునుజిల్లా కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజక వర్గంలోని ప్రతి మండలంలో వారం రోజుల పాటు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్యాన్సర్ వ్యాధిపై ఉన్న భయాన్ని పారద్రోలేందుకు ఎంతో ఖరీదైన స్క్రీనింగ్ పరీక్షలను నియోజకవర్గంలోని ప్రజలకు ఉచితంగా చేస్తున్నటు చెప్పారు.ఈ మొబైల్ బస్సులో అత్యాధునిక అడ్వాన్స్‌డ్ ఎక్విప్మెంట్‌తో మూడు రకాల క్యాన్సర్ పరీక్షలను స్విమ్స్ వైద్యుల పర్యవేక్షణలో పూర్తి ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు.35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ క్యాన్సర్ స్క్రీనింగ్‌టెస్ట్‌చేయించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో క్యాన్సర్ రోగులు కూడా ఈ బస్సు వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుంటే, వారికి ఆరోగ్యశ్రీ లేదా టీటీడీ ప్రాణదాన ట్రస్ట్ ద్వారా పూర్తి ఉచితంగా వైద్యాన్ని అందించ నున్నట్లు ఆమె వివరించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ మంచి ఆలోచనతో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వేమిరెడ్డి దంపతులకు,టిటిడి స్విమ్స్‌వైద్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి మెరుగైన వైద్యాన్ని

2

కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఏఐటీయూసీ నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకువ్యతిరేకంగా, ప్రైవేటుకు కారుచౌకగా కట్టబెట్టాలని కుట్రని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే ఆంజనేయులు కార్యదర్శి పి శంకర్ కిషోర్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందన్నారు. మూడు బ్లాస్ట్ ఫర్నిష్‌లలో ఒకటి మూతపడగా, ఇప్పుడు మరో బ్లాస్ట్ ఫర్నేషను కూడా మూసేశారు. గతంలో విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం 73 లక్షల టన్నులు ఉండగా, గత సంవత్సరం 45 లక్షలకు మాత్రమే ఉత్పత్తి చేశారని తెలిపారు. కావాలనే విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశంలోని అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులు ఉన్నాయి. ఒక్క విశాఖ స్టీల్ ప్లాంట్కే సొంత గనులు లేవు. దీనివలన ఖనిజం తవ్వి తీసుకోవడానికి సొంత గనులు ఉన్న వారికి 500 మాత్రమే ఖర్చవుతుంటే, విశాఖ స్టీల్ ప్లాంట్ ఇనప ఖనిజం టన్నుకి 5940 పెట్టి మార్కెట్లో కొనాల్సి వస్తుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పుట్టినప్పుడు నుండి కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి కేవలం 9 వేల కోట్లు మాత్రమే. కానీవిశాఖస్టీల్ ప్లాంట్ ఇప్పటి వరకుపన్నులు,డివిడెండ్లరూపంలోకేంద్రరాష్ట్రప్రభుత్వాలకు 58 వేలకోట్లకుపైగా చెల్లించింది. రాష్ట్రంలో అతిపెద్ద భారీ పరిశ్రమ అనేకమంది భూములు త్యాగం చేసి,32మంది ప్రాణాల బలిదానంతో విశాఖస్టీల్ సాధించుకోవడం జరిగింది. అటువంటి పరిశ్రమను మూత దానికి కేంద్రంలో ఉన్నబిజెపి ప్రభుత్వం అడుగులు వేయడం దుర్మార్గం. కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి విశాఖ స్టీల్ ని సందర్శించి దేశంలోనే విశాఖ స్టీల్ ప్లాంట్ అత్యుత్తమ మైనదని కొనియాడారు 45 రోజుల్లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ను పరిరక్షించేందుకు ప్రణాళిక సిద్ధంచేస్తానని,మోడీ

నిజప్పించివిశాఖ స్టీల్ ప్లాంట్ పూర్తిసామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించారు. దాదాపు రెండు నెలలుపూర్తికావస్తున్న ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టక పోగ,ప్లాంటు నష్టాల్లోకి పోయే విధంగా చేస్తున్నారు.రాష్ట్రంలో టిడిపిఎన్నికలకు ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ నుపూర్తి సామర్థ్యంతో నడిపించడానికి హామీ ఇచ్చింది. ఇప్పుడు ఇక్కడ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కాకుండా,ఎన్డిఏలో భాగస్వామ్యంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మద్దతుతోనే కేంద్ర బిజెపి ప్రభుత్వం నడుస్తున్నది.కాబట్టి ఇప్పటికైనా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు స్పందించి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించేందుకు చర్యలు తీసుకొని, సొంత గనుల కేటాయించి విశాఖ స్టీల్ ప్లాంట్ నుపరిరక్షించేందుకుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఏఐటియుసి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఏఐటీయూసీ నాయకులు సుబ్బరాయుడు, నున్న ప్రసాద్, వెంకటేశ్వర్లు, రమణయ్య, చిన్నయ్య, బాదుల్లా, బాబయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా సర్వేపల్లి కంపెనీలు

(మొదటి పేజీ తరువాయి)

చూసినప్పుడు వరద మిగిల్చిన నష్టం చాలా బాధ కలిగించదని జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి పిలుపు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరిక మేరకు మాకు చేతనైన సాయం చేస్తున్నామని ఈ విపత్కర పరిస్థితుల్లో ఎంత సాయం చేసినా తక్కువేనని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

క్యాన్సర్ రహిత కోవూరు నియోజకవర్గమే లక్ష్యం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అందించే అవకాశం కలుగుతుందన్నారు. రెండు, మూడు దశల్లో క్యాన్సర్ ను గుర్తిస్తే వైద్యం చేయడం చాలాకష్టతరంగా మారుతున్నతరుణంలో ప్రతిఒక్కరూ ఈఅవకాశాన్ని వినియోగిం చుకుని ముందుగానే పరీక్షలు చేయించుకుని క్యాన్సర్ బారి నుంచి విముక్తి పొందాలని సూచించారు. స్విమ్స్ ఆధ్వర్యంలో సుమారు 25వేల మందికి ఈ పరీక్షలు నిర్వహించగా సుమారు 1500మందికి క్యాన్సర్ ఉన్నట్లు ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి వారందరికీ పూర్తి ఉచితంగా అత్యాధునిక వైద్యం అందించి కాపాడినట్లు కలెక్టర్ చెప్పారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ 10వేల వరకు ఖర్చు అయ్యే ఈ పరీక్షలను విపిఆర్ ఫౌండేషన్,స్విమ్స్ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.3.50 కోట్లరూపాయల విలువైన ఈ మొబైల్ బస్సును స్విమ్స్కు విపిఆర్ఫౌండేషన్ ద్వారావేమిరెడ్డి దంపతులు విరాళంగా అందించారన్నారు. ఈకార్యక్రమంలో డిఎంఅండ్హెచ్వో డాక్టర్పెంచలయ్య, డిసిహెచ్ఎస్రమేష్నాథ్, డిప్యూటీమేయర్ రూప్కుమార్యాదవ్,డాక్టర్అర్జున్రెడ్డి,స్థానికనాయకులుకోడూరుకమలాకర్రెడ్డి,దువ్వూరుకల్యాణ్రెడ్డి,స్విమ్స్వైద్యులు,సిబ్బంది,జిల్లావైద్యారోగ్యశాఖఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలుపాల్గొన్నారు

విజయవాడ వరద బాధితులకోసం స్వచ్ఛందంగా విరాళాలు

విశాలాంధ్ర -కావలి : కృష్ణా, గోదావరి నదులు భారీవర్షాలకు పొంగి పొరలుతూ , అనేక ఏర్లు గట్లుతెగి విజయవాడ నగరాన్ని ముంచెత్తగా , అక్కడి పలుగ్రామాల ప్రజల ఇళ్లల్లోకి నీరు వచ్చి నడుము పైకి వరదనీరు ఇళ్లను ముంచెత్తి వస్తువులు , కష్టార్జితాలు కొట్టుకుని పోయి , నిలువనీడ , తినడానికి ఆహారం , త్రాగునీరు , వాడుకకు నీరు లేక తీవ్ర కష్టాలతో పదిరోజులుగా అలమటిస్తుంటే హృదయంగల కావలి శాసనసభ్యులు దగుమాటి . కృష్ణారెడ్డి బాధితులను స్వయంగా వెళ్లి ఆదరించి సహాయసహకారాలను అందజేయగా , శాసనమండలి ఉపాధ్యాయ ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి ఒకలక్ష 75 వేల రూపాయలను (తన నెలజీతాన్ని) స్వచ్ఛందంగా విరాళంగా ప్రకటించారు. రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కూడా విరాళం ప్రకటించింది !స్వచ్ఛంద సంస్థలు , వ్యక్తులు ఎంతచేసినా వరదముంపుబాధితుల కష్టాలను తీర్చేందుకు ఏ మూలకూ రాదు ! కేంద్రప్రభుత్వం దీనిని జాతీయవిపత్తుగా ప్రకటించి ఆదుకోవాలి.కావలి పట్టణానికి చెందిన వీర రాఘవ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల విరాళం ప్రకటించి, ఆ చెక్కును కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికి మంగళవారం అందజేశారు.

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం - కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:బుచ్చి నగర పంచాయతీలో వర్షాకాలం దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది నిర్వహణలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ డ్రైవ్ లో భాగంగా నగరంలో సైడ్ డ్రైన్స్ శుభ్ర పరచడం ,అలాగే త్రాగునీరు సరఫరా నిరంతరం పర్యేక్షించడం, లీకేజీలు అరికట్టడం, దోమలు ప్రబలకుండా ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం.డోర్ టూ డోర్ చెత్త సేకరణ ,బ్లీచింగ్ పిచి కారి, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నమన్నారు అంతేకాక మరుగు నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ దోమల మందు స్ప్రే ,వెవికల్ వఫాగింగ్ చేయడం వంటి పనులు నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శానిటేషన్ 5 మంది సూపర్ 86 వైజర్స్ శానిటేషన్ సిబ్బంది 1 వెవికల్ ఇంచార్జీ, త్రాగునీరు 2 సూపర్వైజర్ 10 వర్కర్స్ తో పనులు జరుగుతున్నాయి అని అన్నారు.ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ అవగాహన కలిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.నీటిని కాచి వడబోసిన తర్వాత త్రాగడం మంచిదని తెలిపారు.

సింగ్ నగర్లో బాధితుల ఇళ్లకు వెళ్లి పరిశీలించిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: పురపాలక శాఖ మంత్రి నారాయణ విజయవాడ పాయకాపురం, సింగ్ నగర్ లలో ముంపు ప్రాంతాలను సందర్శించి బాధితుల ఇళ్లకు వెళ్లి ఇళ్లలోకి నీరు ఎంతవరకు వచ్చిందో స్వయంగా పరిశీలించి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు వరద నీటిలో పలు ఇళ్లను మంత్రి నారాయణ పరిశీలించారు. అయనతోటి బుచ్చి నగర కమిషనర్ వరద ముంపు సహయక అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతుబజార్ రోడ్డులో వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు జరుగుతున్న తీరును వివరించారు పారిశుధ్యంలో భాగంగా డ్రైనేజీని బ్లీచింగ్ చేస్తున్నాం వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఆహారం, తాగునీరు, నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తున్నాం ఇంకా కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తోంది. రేపు సాయంత్రానికి కొంత వరుకు నీళ్లన్నీ బయటకు వెళ్లిపోతాయి నీరు తగ్గిన 24 గంటల్లో సాధారణ పరిస్థితిని తీసుకొస్తాం నీరున్న ఖాళీ ప్రదేశాల్లో మోటార్లతో నీటిని తోడుతున్నాం. వరద తగ్గిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి వరద తగ్గిన ప్రాంతాల్లో రేపటిలోగా పారిశుధ్యం పూర్తి చేస్తామన్నారు. నేటి రాత్రికి పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పూర్తి కానున్నాయి.సిబ్బంది ఉత్సాహంగా పనిచేస్తున్నారు డ్రైనేజీ పనులపైనా పూర్తి దృష్టి సారించాం. నీరు ఉన్నా చెత్తను తొలగించకుంటే అంటు రోగాల బారిన పడతారు.అందుకే నీటిలోని చెత్తను తొలగిస్తున్నాం. ఆరోగ్య శాఖతో నిరంతరం వైద్య పరీక్షలు,మందులు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.

దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు -మంత్రిఆనం

విశాలాంధ్ర-నెల్లూరు :మంగళవారం విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నా దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది, బుడమేరు వరదల వల్ల ఏర్పడిన ప్రమాదకర పరిస్థితుల నుంచి ప్రజలందరికీ ధైర్యం, స్థైర్యం ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు దైవాన్ని ప్రార్థించడం ఆన వాయితీ అని, ఇలాంటి ఉపద్రవాల నుంచి ప్రజలను కాపాడేందుకుమన ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈనెలలో శాంతియజ్ఞం నిర్వహించేందుకు అధికా రులతో మాట్లాడి నిర్ణయంతీసుకున్నట్లు చెప్పారు. దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ వరద బాధితుల్లో గుండె ధైర్యం ఆనందం నింపేలా మంత్రి ఆనంరామనారాయణరెడ్డి పర్యటనలువరదలతో తల్లడిల్లిన బాధితులను అక్కున చేర్చుకుని ప్రభుత్వపరంగా చేపట్టినఅన్ని సహాయక కార్యక్రమాలనుబాధితులకుఅందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీళ్లల్లోనే వున్న వారిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి అక్కడ అన్ని వసతులు కల్పించేలా ఎప్పటికప్పుడు అధికా రులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా తమకు కష్టకాలంలో అండగా నిలిచి తమ కళ్లల్లో ఆనందం నింపారని బాధితులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రప్రజలందరూ సుభిక్షంగా ఉండడమే ఈ శాంతి యజ్ఞం ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారి ఆలయాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరదల వల్ల దెబ్బతిన్న ఆలయ పరిసరాల్లో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినట్లుచెప్పారు. నవరాత్రుల్లోగా ఆలయ ఘాట్రోడ్డు పునర్నిర్మించి వాడుకలోకి తీసుకొస్తామన్నారు. ఆలయంలో ఇంజనీరింగ్ అధికారులు ఇదే పనిలో నిమగ్నమైవున్నారని చెప్పారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి ఆలయంలో సౌకర్యాల కల్పనే ప్రధాన లక్ష్యం అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

వినాయక చవితి వేడుకల్లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.. నాట్యంలో ప్రదర్శన కనబరచిన నృత్య కళాకారినులకు మెమొంటోలు అందజేశారు. అనంతరం కావలి పట్టణం 16వ వార్డు బాలకృష్ణారెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు భీమవరపు బాలాజీ, వార్డ్ ఇంచార్జ్ మాల్యాద్రి, ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

అత్యవసర సమయానికి రాని 108 వాహనం

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన చింతలూరు వెంకటమ్మ చలి జ్వరంతో అనారోగ్యానికి గురై అపస్మారక స్థితిలో పడిపోగా ఆమెను వైద్యశాలకు తరలించేందుకు గ్రామస్తులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా హెల్ప్ లైన్ అధికారులు కాల్ రిసీవ్ చేసుకొని డ్రైవర్ మీకు కాల్ చేస్తాడని చెప్పిన గంట కు కూడా ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకే ప్రభుత్వం 108 వాహనాన్ని ప్రవేశపెట్టిందని వాటి అమలులో ఇటువంటివి చోటుచేసుకోవడం వలన 108పై నమ్మకం లేకుండా పోతుందని ఉన్నత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంత ప్రమాద బాధితులకు మెరుగైన సేవలు అందించేలా, మునుముందు ఇటువంటి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషక్ మహన్ మాసోత్సవాలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు ఐ సిడిఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్ వాడి కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు,పిల్లలు తల్లిలకు పిల్లలు ఎదుగుదలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం కోసం నిర్వ హి స్తున్న పోషక్ మహన్ సిడిపిఓ సునంద పర్యవేక్షణలో జరిగే కార్య క్రమంలో వేపినాపి సెక్టార్ పరిధిలోని పోకురు పల్లి అంగన్ వాడి కేంద్రం లో సూపర్ వైజర్ పి.సౌజన్యఅద్వా ర్యాన మం గళవారం గర్భవతులకు, బాలింతలకు,కిశోరి బాలికలకు,మంచి పౌష్టి కాహారం కలిగిన ఆకుకూరలు,కాయగూరలు తీసుకోవాలన్నారు. అంగన్వాడిలో ఇచ్చె బాలమృతం, కోడి గుడ్లు ఇచ్చె ఆహారం పిల్లల ఎదుగుదలకు,తల్లుల అరో గ్య రక్షణకు అం గన్వాడి కేంద్రంలో ఇచ్చె అహరాన్ని తప్పని సరిగా ఉపయోగించుకోవాలని, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సుప్రజా,రేణు కా,సుజాతా, శకుం తల పాల్గొన్నారు. కుల్లూరు సెక్టర్ పరిధిలోని మాదన్న గారి పల్లెలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్ అను పమా రాజకూమరి అద్వార్యాన గర్భవతులకు,బాలింతలకు, కిశోరి బాలికలకు పౌష్టికాహారం పై,భేటీ బచావో,భేటీ పడావో పై,విద్యా పై అవగాహన కల్పించారు.మంచి పౌష్టికాహారం తీసుకోడం వలన తల్లులకు అరోగ్య రక్షణ, పిల్లల ఎదుగుదలకు విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోగర్భవతులు, బాలింతలు, కిశోరి బాలికలు, ఎఎన్ఎం,అశా లు పాల్గొన్నారు .

ఆర్ఎస్ఆర్లో భారత్ ఆర్మీ జవాన్లు

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను భారత ఆర్మీ విజిట్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ఆర్మీ 60 మంది తో చియాచిన్ నుండి ఇందిరాపాట్ (అండమాన్ నికోబార్ దీవులు) వరకు సైకిల్ ర్యాలీ తో 5500 కిలోమీటర్లు చేస్తున్న సందర్భంగా మధ్యలో ఆర్ఎస్ఆర్ కళాశాలను విజిట్ చేసి బీటెక్ విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయినట్లు వారు తెలిపారు. ఈ సైక్లింగ్ ర్యాలీకి మేజర్ అభినవ్ రావత్ మరియు మేజర్ అభిజిత్ సింగ్ ల పర్యవేక్షణలో జరిగిందని తెలిపారు. ఈ ఇంట్రా క్ట్ సెషన్లో మేయర్ అభినవ్ రావత్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండియన్ ఆర్మీలో మూడు రకాలుగా గొప్ప ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఒకటి ఎలక్ట్రానిక్స్ విద్యార్థిని విద్యార్థులకు సిగ్నల్ సిస్టం లోను ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థిని విద్యార్థులకు అన్ని వాహనాలు, వెపన్స మెయింటెనెన్స్ లోనూ ఇతర విద్యార్థులకు ఇతర అన్ని రంగాలలో అద్భుతమైన అవకాశాలు ఉంటాయని వారు తెలిపారు. అధిపతులు బీటెక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

SBFC

ఎస్బిఎఫ్సి ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్గుర్తింపుసంఖ్య:యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్బీఎఫ్సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 20, సెప్టెంబరు 2024- ఉదయం 10.30** గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

నెల్లూరు బ్రాంచ్ చిరునామా: ఎస్బీఎఫ్సీ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.16-2-561, శంకర అగ్రహారం, ఇందిరాభవన్ రోడ్డు, కొత్తహాల్ దగ్గర, బ్యాంక్ఆఫ్ బరోడా ఎదుట, ధనలక్ష్మి బ్యాంక్ పైన, నెల్లూరు జిల్లా, పిన్-524001 AP00029017, AP00325920, AP00399396, AP00512696, AP00515472, AP00520245, AP00555504, AP00565548, AP00596015, AP00597664, AP00604466, AP00604946

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్బీఎఫ్సీ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంప్రదించు సంఖ్య(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్బీఎఫ్సీ ఫైనాన్స్ లిమిటెడ్ కలిగియున్నది.

కిశోర బాలికలు, గర్భవతులకు పౌష్టికాహారం : సూపర్వైజర్ పద్మజ

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రంలోని కుడితిపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో మడమనూరు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో పోస్టికాహార మసోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు ఈనెల 1నుంచి 30వ తేదీ వరకు జరిగే పోస్టికాహార మాసో త్సవాలు భాగంగా మండలంలోని జట్ల కొండూరు, కొండూరు సత్రం, బండేపల్లి, గ్రామాల అంగన్వాడి కేంద్రాలు కలిసి కుడితిపల్లి అంగన్వాడి కేంద్రంలో గర్భవతులు బాలింతలు కిషోర్ బాలికలు తల్లులకు పోస్టి కాహారం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలని ఆమె సూచించారు. అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రత పిల్లల పరిశుభ్రత గురించి వివరించామని అన్నారు. పోస్టికాహారం కొరకు గుడ్లు చిక్కీలు తదితర విలువలు కూడిన ఆహారం అందిస్తున్నామన్నారు. సీజన్లో దొరికే పండ్లు ఆకుకూరలు ఎక్కువ తీసుకోవాలని తెలియజేశారు అనంతరం సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో శీమంతాలు, అన్న ప్రసన కార్యక్రమాలు నిర్మించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిహెచ్. విజయమ్మ, వెంకటనారాయణమ్మ, విజయమ్మ, పెంచలమ్మ, సుబ్బరామమ్మ, సౌమ్య, శేషమ్మ, ఏఎన్ఎం రజిత, సుప్రియ, ఆషా చంద్రమ్మ, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం ద్వారానే పిల్లల ఎదుగుదల-రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-రాపూరు:మంచి పౌష్టికాహారం ద్వారా పిల్లలకు ఆరోగ్యంత్వ రితగతిన ఎదుగుదల అని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గోనుపల్లి సేక్టార్ అంగన్వాడి సూప ర్ వైజర్ రాజ్యలక్ష్మీ తెలిపారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిదిలో పోషణ్ మహన్ మాసోత్సవలలో బాగాంగా రాపూరు మండలంలోని గోనుపల్లి సేక్టార్ పరిధిలోని గుండవోలు 1 అంగ న్వాడి కేంద్రంలో బుదవారం సిడిపిఓ సునంద పర్వేక్షణలో సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ అద్వార్యాన తల్లులకు, కిశోరి బాలికలకు, గర్భవతులకు పౌష్టి కాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, తప్పనిసరిగా సేంద్రియ ఎరువులతో పండించిన ఆకుకూరలు, కూరగాయలు అధికంగా తీసుకోవాలన్నారు. దానివలన పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుదల వుంటుందని, పౌష్టికాహారం వలన పిల్లలకు,తల్లులకు జరిగే లాభాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ఎఎన్ఎం, అశావర్కర్, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

పోష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం

విశాలాంధ్ర -మనుబోలు: పోస్టికాహారంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని మనుబోలు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్. రమణమ్మ తెలిపారు. వెంకటాచలం ఐసిడియస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు మంగళవారం మనుబోలు మండలం వెంకన్నపాలెం అంగన్వాడి కేంద్రంలో పోస్టికాహార వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు గర్భవతులు తీసుకోవలసిన ఆహారం తక్కువ ఖర్చులతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు. సీజన్ లో దొరికే పండ్లు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు: ముత్యాలమ్మ, రమణమ్మ, ఇంద్రసేనమ్మ, పూర్ణిమ, మహిళా పోలీస్ సుజాత, ఆశా సునీత, బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

"గ్రాండ్ పేరెంట్స్ డే" సెలబ్రేషన్స్

విశాలాంధ్ర -కావలి : ఎంతో మంది గ్రాండ్ పేరెంట్స్ సెలబ్రేషన్స్‌లో పాల్గొని మాట్లాడుతూ మేము మనవళ్లను, మనుమరాళ్లను బాగుగా చూసుకుంటామని, వారు అల్లరి చేస్తే సహిస్తూ, వారు చెప్పేది వింటూ, వారి తల్లిదండ్రుల నుండి చిన్న దెబ్బ అయినా కూడా పడకుండా అడ్డు కుంటూ వారు నిరుత్సాహానికి గురికాకుండా చూస్తూ జీవితాంతం అవసరమయ్యే అనేక మంచి మాటలను వారికి బోధిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ తాతలు, అమ్మమ్మలు, మనవళ్ళు, మనవరాళ్ల మధ్య ఉన్న సంబంధాన్ని తెలియ చేయుటకు ఈ కార్యక్రమం జరుపుతున్నామని అమ్మమ్మలు, తాతయ్యలు పిల్లల సంరక్షణలో ఎంతో సహాయంగా ఉంటారని వారికి ఎంతో అనుభవం జీవితంలో ఉండడం వల్ల వారి అనుభవం పిల్లలకు ఎంతో ఉపయోగపడుతూ వారి భవిష్యత్తు పునాదులకు దోహదం చేస్తుందని జీవితంలో కష్టాలను ఎదుర్కొని విజయం ఎలా సాధించాలో పిల్లలకు వివరిస్తారని తెలియజేశారు.ఇందులో భాగంగానే నలంద ఒలింపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ గూర్చి ఎంతో వివరంగా పిల్లలకు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలనిజిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్బ్యాంక్అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమితి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన క్లస్టర్ లకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో పిఎంఇజిపి పథకంక్రింద దరఖాస్తు చేసుకున్నలబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరుచేయాలని ఆయనచెప్పారు.జిల్లాలో ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు ప్రభుత్వ సంక్షేమకార్యక్రమాలకు సంబంధించి బ్యాంకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. ప్రైవేట్ సెక్టార్ బ్యాంకు ప్రభుత్వంఇచ్చిన లక్ష్యాలనుపూర్తిచేయాలన్నారుజిల్లాలో నెలాఖరు లోగా కౌలు రైతులకు లోన్ క్రెడిట్ కార్డ్సు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఉద్యాన వన, మత్స్య, పశుసంవర్ధక రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్సు పంపిణీ చేయాలనిఆయన చెప్పారు.జిల్లాలోగృహ నిర్మాణ లబ్ధిదారులకు 2లక్షల వరకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లును ఆదేశించారు. ఈసమావేశంలో ఎల్డిఎం ప్రదీప్ కుమార్, రిజర్వ్ బ్యాంకు ఏజిఎం హనుమ కుమారి,నాబార్డ్ డిడిఎం బాబు, వ్యవసాయ శాఖ జెడి సత్య వాణ్ణి, పశుసంవర్ధక శాఖ జెడి కోటేశ్వరరావు,మత్స్య శాఖ జెడినాగేశ్వరరావు,చేనేత శాఖ ఏడివర ప్రసాద్,ఎస్బిఐ ప్రతినిధి శ్రీనివాసరావు, ఏపిజి బ్యాంక్ ప్రతినిధి మోహన్ రెడ్డి, కెనరా బ్యాంక్ ప్రతినిధిరవీంద్ర నాథ్ పాల్గొన్నారు.

కులగణన చారిత్రక అవసరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిపి.మాలకొండయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కులగణన చారిత్రక అవసరమని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ పి.మాలకొండయ్య అన్నారు.బుధవారం కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా రాజకీయ పార్టీలు వాటి ఎన్నికల మేనిఫెస్టోలో కుల గణన జరిగి తీరాల్సిందేనని పొందుపరిచి ఉన్నారు. బీహార్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అనుమతించనప్పటికీ కుల గణన జరిపి దాని వివరాలు సెప్టెంబరు రెండవ తేది బాహ్య ప్రపంచానికి తెలియజేశారు. బీహార్ రాష్ట్రంలో 64% బీసీలు ఉన్నట్లు లెక్క తేలింది. తమిళనాడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర చట్టసభలలో తీర్మానం చేసి కేంద్రానికి పంపటం మంచి పరిణామమన్నారు. 2014 ఆగస్టు 1న లోక్ సభలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను ప్రభుత్వ ఆర్థిక సహాయ శాఖ మంత్రి తెలిపిన వివరాల ప్రకారం 30 లక్షల 84 వేల 530 మంది వీరిలో బీసీ ఉద్యోగుల సంఖ్య సుమారు 11% లోపు చాలా తక్కువ అని తెలుస్తుంది. భారత రాష్ట్రపతి సెక్రటేరియట్ గ్రూప్ ఎ ఆఫీసర్ల సంఖ్య ఒక్కరు కూడా బీసీలు లేరు. యూపీఎస్సీ వారు నియమించిన సిబ్బందిలో 651మందిలో తొమ్మిది శాతం మాత్రమే బీసీ ఉద్యోగులు ఉన్నారు. ఐఐటి బొంబాయి టీచింగ్ ఫ్యాకల్టీ దాదాపు 500 మందిలో ఐదుగురు మాత్రమే బీసీలు ఉన్నారు. అసెంబ్లీ మొఖం చూడని అనేక బీసీ కులాలకు సామాజిక న్యాయం వర్తింపచేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్థిక రంగంలో విద్య, వైద్యం, రియల్ఎస్టేట్, పరిశ్రమలు ఈ అన్ని కూడా కొద్దిమంది కార్పొరేట్ శక్తుల ఆధీనంలో కేంద్రీకృతమై ఉన్నాయి. కాబట్టి ఆర్థిక రంగంలో ఆయా కులాలను ప్రోత్సహించవలసి ఉంది.వీటన్నింటినీ సాధించటానికి కందుకూరులో అతి త్వరలో అన్ని కులాలతో కలిసి బీసీ సంఘం ఒక పెద్ద సదస్సును ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తున్నాం. దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఓగూరులో ఎస్సీ(మాదిగ) లకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలం ఓగూరులో ఎస్సీ(మాదిగ) కాలనీవద్ద తూము విషయంలో వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని కాలనీ వాసులు మంగళవారం విమర్శించారు. వాస్తవాలను దాచిపెట్టి, రాజకీయ రంగు పులిమేం దుకు ప్రయత్నించడం వైసిపి నేతలకే చెల్లిందన్నారు. వాస్తవానికి 30 సంవత్సరాల క్రితం కాలనీ ఏర్పడినప్పుడు, రాకపోకల కోసం 20 అడుగుల వెడల్పుతో విశాలంగా రోడ్డు ఏర్పాటుచేసి, సీసీ రోడ్డు నిర్మించారని అన్నారు. 30 సంవత్సరాలుగా కాలనీవాసులు అందరూ ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా ఉంటుంటే, గ్రామ వైసిపి నాయకుడు చీమల వెంకటరాజాకు కన్నుకుట్టి, కాలనీవాసుల మధ్య గొడవలు సృష్టించేందుకు కుట్ర పన్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం(2023)లో, కాలనీకి ఉత్తరం వైపుగా వెళ్లే చెరువు వాగును ఆక్రమించి, దానిపై రోడ్డు మరియు తూము అక్రమంగా నిర్మించారని చెప్పారు. ఆది ఆంధ్ర కాలనీలో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా, నలుగురిని పోగేసి, ప్రతిరోజు వారిని రెచ్చగొట్టి, మాలో మాకు తగవులు పెట్టడమే చీమల వెంకటరాజా నైజం. వైసిపి నీచ రాజకీయాల కోసం మమ్మల్ని బలి పశువులను చేయొద్దని చీమల వెంకటరాజాను, వైసిపి నేతలను హెచ్చరించారు.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసులు, కాలనీవాసులు డొక్కా రూబెన్, పోలిపోగు వాసుదేవ్, సింగయ్య, కరేటి ప్రభాకర్, కోట కోటేశ్వరరావు, చిరంజీవి, కొండయ్య, రాయపాటి బాబురావు, పోలిపోగు మాల్యాద్రి, రావినూతల చిన్న, కోట మధు, రాయపాటి పుల్లయ్య, పోలిపోగు వెంకట్రావు, గద్దె అశోక్, లక్కెనబోయిన కోటేశ్వరరావు, బాణాల మరియదాసు మరియు ఆదిఆంధ్ర కాలనీ పెద్దలు ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ తిరుమణిశ్రీ పూజకు ఈరోజు ఇదే విషయంపై అర్జీ రూపంలో ఫిర్యాదు చేశారు.

వినాయకుడిని దర్శించుకున్న టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని కొత్తపాలెం కృష్ణ బలిజ సంఘం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా నాల్గవ రోజు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కృష్ణ బలజ సంఘం వారు ఎంతో భక్తి శ్రద్ధలతో ఐక్యమత్యంగా కలిసి వినాయకుడిని ఏర్పాటు చేసుకొని ఘనంగా పండుగను నిర్వహించుకుంటున్నారన్నారు. తమ సొంత నిధులతో కలిసికట్టుగా తారతమ్యాలు లేకుండా రాముల వారి దేవస్థానంను నిర్మించుకొని వారి వారి కార్యక్రమాలను నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారి అభ్యున్నతకు టిడిపి ప్రభుత్వం ఎప్పుడు వారికి తోడుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బలిజ సంఘం కమిటీ నిర్వాహకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్ధులకు స్టేషనరి పంపిణి

విశాలాంధ్ర -రాపూరు : మండల వైసిపి నాయకులు బండి రత్నాకర్ రెడ్డి నేతృత్వంలో శానయా పాళేంలోని మండల ప్రజా పరిషత్ ప్రైమరి పాఠశాల పిల్లలకు,వాటర్ బాటిల్స్ పెన్నులు ,స్టైషనరి అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

'గుడ్ టచ్- బాడ్ టచ్ " - జనవిజ్ఞానవేదిక సదస్సు !

విశాలాంధ్ర -కావలి : కావలి ట్రంక్ రోడ్డులోని భాష్యం హైస్కూల్లో కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు పట్టణ అధ్యక్షుడు , తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు సదస్సు జరిగింది . సదస్సును పట్టణ కార్యదర్శి , గాదం శెట్టి హరనాథ్ ప్రారంభిస్తూ జనవిజ్ఞాన వేదిక ఆశయాలను వివరిస్తూ , శాస్త్రీయాదృక్పథం పెంచి , పర్యావరణ పరిరక్షణ చేయడం , మూఢ నమ్మకాల నిర్మూలనకోసం 1988 నుండి పనిచేస్తున్నదన్నారు ! ప్రధాన వక్తగా జేవీవీ కార్యవర్గ సభ్యురాలు,సి. శారదబాలబాలికలకు కౌమాం´దశలో వచ్చే శారీరక - మానసిక మార్పులను గురించికౌమారదశ ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని , దానిని తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పిల్లలలో తగ్గేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కౌమారదశ పిల్లలు తమలో వస్తున్న మార్పులకు భయపడక , తల్లిదండ్రులతో గానీ , ఉపాధ్యా యులతో చెప్పి , అనుమానాలు తీర్చుకుని కౌమారదశను ఆరోగ్యకరంగా అధిగమించాలని చెప్పారు . గుడ్ టచ్ అంటే ఎక్కడెక్కడ తాకవచ్చో అక్కడ తాకదగిన వారు తాకడం అనీ, బుగ్గలు , పెదవులు , ఛాతి భాగం , బొడ్డుకింది భాగం , తొడల మధ్యభాగాలను ఎవ్వరూ తాకరాదని అలా తాకడం బాడ్ టచ్ అని, ఇలా " ఎవ్వరినీ తాకనివ్వరాదని తాకడానికి ప్రయత్నించిన ఎవరినైనా గట్టిగా అరచి తోసెయ్యాలని, పరాయివారి మాటలను నమ్మి ఎక్కడికంటే అక్కడికి వెళ్లరాదని, పరాయివారిచ్చే స్వీట్లు , చాక్లెట్లను ఆశచూపి ఇవ్వబోతే తీసుకుని మోసపోరాదని, తమను తాము రక్షించుకునే ప్రయత్నం చేసుకోవాలని,బాలురు కూడా కౌమాదశలో చెడు ప్రభావాలకు లొంగకుండా ప్రవర్తనను మంచిబాటలో మలచుకోవాలన్నారు. న్యాయవాది సాయికుమార్ ఫోక్సో వంటి చట్టా లను వివరించారు. రఫీ, జమున,సుబ్బరాయశర్మ తదితర జన విజ్ఞానవేదిక బాధ్యులు వివిధ అంశాలపై అవగాహన కల్గించారు. భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ జనవిజ్ఞానవేదిక ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సు తమ పాఠశాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. !వై . మహాలక్ష్మి, శ్రీలక్ష్మీ అను 10 వ తరగతి విద్యార్థులు సైన్స్ ప్రబోధగీతం పాడారు, ఉపన్యసించారు. వారికి జనవిజ్ఞానవేదిక సైన్స్ ప్రబోధిత పుస్తకాలను బహూకరించింది.

ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎస్ఈఐఎల్ ఎనర్జీ రూ. 50 లక్షల విరాళం

విశాలాంధ్ర -ముత్తుకూరు : భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐ పి పి) ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్), ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి వరద బాధితుల కోసం 50 లక్షల రూపాయల విరాళంగా అంద జేసింది. మంగళవారం విజయవాడలో ఇటీవల సంభవించిన వరద బాధితులను ఆదుకోవడానికి ఈ నిధులను ఇచ్చింది. సంస్థ ప్రతినిధులు బ్రిగేడియర్ జి .ఎన్ రఘురామ్ (అడ్మిన్ హెడ్), ఆల్బర్ట్ డేవిడ్ పీటర్ (సి ఎస్ ఆర్ హెడ్) గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గనీ విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో చెక్కును అందించారు. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ విజయవాడ లో వరదలు సృష్టించిన విధ్వంసానికి మేము విచారం వ్యక్తం చేస్తున్నాం. వరద ప్రభావితమైన వారి జీవితాల్లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి రాష్ట్ర పరిపాలన యంత్రాంగము చేస్తున్న కృషికి మా వంతు సహకారం అందిస్తున్నాం" అని పేర్కొన్నారు.

గాంధీ ఆశ్రమాన్ని సందర్శించిన కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మహాత్మాగాంధీ సబర్మతి ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని గాంధీ ఆశ్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆశ్రమానికి తొలి సారిగా విచ్చేసిన కలెక్టర్ ఆనంద్‌కు ఆశ్రమ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోశాల, అతిథిగృహాన్ని పరిశీలించారు. గాంధీ ఫోటో ఎగ్జిబిషన్ కేంద్రాన్ని పరిశీలించి, గాంధీజికి ఆశ్రమానికి ఉన్న అనుబంధాన్ని తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సబర్మతి ఆశ్రమాన్ని పర్యాటకంగా అభివృద్ధిచేసేందుకుకృషిచేస్తామన్నారు. ఆశ్రమంలో కలెక్టర్‌ను కలిసిన రైతులు వరదలసమయంలోఆశ్రమానికి రక్షణగా పెన్నానది ఒడ్డున రిట్కెనింగ్ వాల్ లేదా రాళ్లతో కట్టలు నిర్మించాలని కోరారు. అలాగే పొర్లుకట్ల నుంచి ఆశ్రమానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంటగాంధీ ఆశ్రమ కో కన్వీనర్‌నెల్లూరు రవీంద్రారెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహార వినియోగం తల్లిబిడ్డలకు శ్రేయస్కరం -సిడిపిఓ

విశాలాంధ్ర -బిట్రగుంట: బలవర్ధకమైనపౌష్టికాహారాన్ని సమపాళ్లలోతీసుకోవడం తల్లి,బిడ్డలకు శ్రేయస్కరమని, అంగన్వాడీకేంద్రాలలో పంపిణీచేసే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వలన గర్భవతులు బాలింతలకు రక్తం వృద్ధిచెంది రోగనిరోధకశక్తి పెరుగుతుందని కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సౌజన్య అన్నారు. తల్లిపాల మాసోత్సవాలలో భాగంగా మంగళవారం బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు అంగనవాడి కేంద్రంలో గర్భవతులు బాలింతలతో ఆమె మాట్లాడారు. పరిసరాలలోదొరికే ఆకుకూరలు చిరుధాన్యాలు తీసుకోవడంవలన పోషకాహార లోపాన్ని అధికమించి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కె కోటేశ్వరి, సుప్రజ, మహిళాపోలీస్ ఆశ, అంగన్వాడికార్యకర్తలతో పాటు గర్భవతులు, బాలింతలు హాజరయ్యారు.

వరద బాధితుల సహాయార్థం ఎన్జీఓస్ అసోసియేషన్ రూ.1,00,116 చేయూత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విజయవాడ నగరంలో కురిసినభారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వరదబాధితుల సహాయార్థం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు కలెక్టర్ ఓఆనంద్‌కు శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా ఏపీఎన్జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యములో వరద బాధితులకు 100116 అక్షరములా ఒక్క లక్షా నూట పదహారుల రూపాయలు ముఖ్య మంత్రి సహాయ నిధి పేరుతో కలెక్టర్‌కు చెక్కును అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదకర విపత్తులు సంభవించినపుడు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేసిన శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లాఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు ఎన్.ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మధు, జిల్లా సంయుక్త కార్యదర్శులు విజయకుమార్, ఎల్.పెంచలయ్య, జి.సువర్ణ, రాష్ట్ర మహిళా కో చైర్పర్సన్స్వర్ణలత, మహిళా చైర్పర్సన్ చిన్నమ్మ, రాపూరు తాలుకా అధ్యక్షులు టి.మల్లిఖార్జున, నెల్లూరు నగర కోశాధికారి సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జనార్దన్, నగర ఉపాధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత కస్టమర్లకు బజాజ్ అలియంజ్ సహాయం

విశాలాంధ్ర - నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఇటీవల వరదలు ప్రజల జీవితానికి,ఆస్తికి విస్తృతస్థాయిలో నష్టాన్ని కలిగించాయని,రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్నిఅందించనున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ మేరకుబజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్లతమనిబద్ధతను తెలుపుతున్నట్టు చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణప్రజలకుబజాజ్ అలియంజ్జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియంజ్ తన కస్టమర్లకు షేర్ చేసిన ఎస్ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాలి - ఏఐటియుసి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్ అన్నారు. స్థానిక కోటారెడ్డిభవన్లో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు మురళి అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించాలని ఈనెల 10వ తేదీ రాస్తారోకో కు పిలుపునివ్వడం జరిగిం దని వారు అన్నారు. రాస్తారోకో చేస్తున్న ప్రతి ఏరియాలో పోలీసులు జొరబడి వారిని అరెస్టు చేయటం సరికాదని అన్నారు. ప్రజా హక్కులు కాపాడాల్సిన పోలీసులే హక్కుల కోసం పోరాట కార్మిక సంఘాలకు నోటీసులు ఇవ్వడం సరికాదని వారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఎవరిని తమ హక్కుల కోసం పోరాటం చేయకుండా పోలీసులను ఉపయోగించి పోరాటాలను అణగదొక్కారని అదే బాటలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేయటం మంచి పద్ధతి కాదని వారు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అమ్మే ప్రయత్నం చేస్తూ దేశ ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని వారు ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మోడీ చేసిన ప్రజావ్యతిరేక పాలనకు జగన్మోహన్ రెడ్డి ఆమోదించారని దానిని మా ప్రభుత్వం వస్తే రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్తులను కాపాడతామని టిడిపి, జనసేన చెప్పడం జరిగిందన్నారు. వారు చెప్పిన విధంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలే తిరిగి ఈ ప్రభుత్వం చేస్తే ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నత్తా రామారావు, కోటేశ్వరరావు, ఉప్పుటూరు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ళ బాలికపై అఘాయిత్యం..

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలంలో దారుణం జరిగింది. అబంశుభం తెలియని చిన్నారిపై ఓ కామాందుడి కన్ను పడింది. తొమ్మిది ఏళ్ల బాలికపై ఓ మానవమృగం చెడుకు పాల్పడింది. వరుసకు బాబాయి అయ్యే వ్యక్తి సమాజం చీకొట్టే పనికి ఒడిగట్టాడు. తుమ్మల కార్తిక్ అనే మానవ మృగం పసిబిడ్డను నమ్మబలికి తిను బండారాలు కొనిస్తానని చెప్పి తర్వాత వాడి విషపు బుద్ధిని బైట పెట్టాడు. గాయానికి గురై బాలిక బిగ్గరగా ఎడవడంతో అక్కడి నుండి పరారైయ్యాడు. ఈ మనవ మృగం ఇటీవలే పెళ్ళి చేసుకుని హైదరాబాదులో ఉంటున్నాడు. వినాయక చవితి పండుగకు అని గ్రామానికి వచ్చాడు. బాలికను ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఉలవపాడు తరలించారు. ఇక్కడ విధులు నిర్వహించే డాక్టర్ సెలవులో ఉండటంతో కందుకూరుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అవసరం

విశాలాంధ్ర- ముత్తుకూరు : పిల్లలకు ప్రధానంగా తల్లిదండ్రులు పౌష్టికాహారాన్ని ఇవ్వడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వారికి భవిష్యత్తులో ఎలాంటి రోగాలు వచ్చే అవకాశం ఉండదని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. మంగళవారం పౌష్టికాహార మాస ఉత్సవాలలో భాగంగా మండలంలోని తాళ్లపూడి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం మాస ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్న ఆకుకూరలు, కాయకూరలు ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తగినంత నీరును కూడా తాగాల్సి ఉంటుంది అన్నారు. చుట్టుపక్కల పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్లలోపు పిల్లలను ఆమె ఎత్తు, బరువు చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాపమ్మ, శ్రీలత, సుభాషిని, ఎం ఎస్ ఎం గాయత్రి, ఏఎన్ఎం జ్యోతిర్మయి, జి ఎన్ ఎం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర -మనుబోలు: పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని డిపిఓ సుస్మిత రెడ్డి పేర్కొన్నారు. డిపిఓ సుస్మిత రెడ్డి సెప్టెంబర్ 14 నుండి స్వచ్ఛత సేవా కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర జిల్లాల ప్రారంభం కానున్నాయన్నారు. మంగళవారం ఆమె మనుబోలు పంచాయతీ కు సాధారణ తనిఖీల భాగంగా చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 15 రోజులు పాటు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. పారిశుద్ధ కార్మికుల కొరకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 15వ తేదీన వైకే రన్ అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఎండిఓ వెంకటేశ్వర్లు. పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సంయుక్త సంరక్షణలోని పిల్లలకు నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర -కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు ,బియ్యం, ప్రతి నెలా పోస్టాఫీసు నందు నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అతిథులుగా విశ్రాంత బి సి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాధర్ బాషా, విశ్రాంత లెక్చరర్,బి వి రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎంవిఎన్ ప్రసాద రావు,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పేద పిల్లల్ని దత్తత తీసుకొని సంరక్షించడం అభినందనీయమని పేర్కొన్నారు. సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలు ఎంతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.పిల్లల్ని దత్తత తీసుకోని సహాయం అందజేస్తున్న దాతలను అభినందించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను అభినందించారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పేద పిల్లల్ని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, బెజవాడ.ప్రకాష్ - శకుంతలమ్మ దంపతులకు, సామ్ సదాప్స - అముద సదాప్స దంపతులకు,డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత దంపతులకు, డాక్టర్ పి పద్మజకి, డాక్టర్ పార్థసారథి రాజు -డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి,డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు,యమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు, కూచిపూడి నృత్య గురువు లిఖితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.